**'సంబంధానుభూతి మాసము'** 15.07.2016

## ఖుదా దోస్త్

**1. నషా** – ఖుదా నా స్నేహితుడు.

– ( మీ స్నేహితుడైన ఖుదాతో ఈ విధంగా మాట్లాడండి) స్నేహితుడా! నాకు నీ స్నేహం దొరికినందుకు ఎంతో గర్వంగా ఉంది... నేను ప్రపంచంలో అందరికన్నా సౌభాగ్యశాలి ఆత్మను. ఎంతో కాలం నుండి దూరమైన నా స్నేహితుడు నాకు మళ్ళీ లభించారు... స్నేహితుడా! నేను నాలోని అన్ని మంచి గుణాలను, దివ్యతను, పవిత్రతను పోగొట్టుకున్నాను. కానీ ఇటువంటి సమయంలో కూడా నువ్వు నన్ను నీవాడిగా చేసుకుని నీ స్నేహ ధర్మాన్ని పాటిస్తున్నావు... స్నేహితుడా! నువ్వు మళ్ళీ నన్ను నీ సమానంగా పావనంగా శ్రేష్ఠంగా తయారు చేసావు... స్నేహితుడా! నేను కూడా ప్రతిజ్ఞ చేస్తున్నాను, నేను నీతో చేసిన పవిత్రత ప్రతిజ్ఞను నా అంతిమ శ్వాస వరకు నిలబెట్టుకుంటాను... నీకు పవిత్రత ఎంతో ప్రియమని నాకు తెలుసు... నీ ప్రేమ, నీ నుండి లభించిన సుఖము ముందు నేను నా సర్వస్వాన్ని బలిహారం చెయ్యడానికి తయారుగా ఉన్నాను...

**2. యోగాభ్యాసం** –

1. రోజంతా మీ ఖుదాదోస్త్‌తో ఉండండి... వారితోటే తినడము, ఆడుకోవడము, తిరగడము, ఆడడము, పాడడము... మీ పురుషార్థాన్ని శ్రేష్ఠంగా చేసుకోవడానికి, ఈశ్వరీయ సేవలలో సఫలతను పొందడానికి వారి సహాయాన్ని తీసుకోండి.
2. మీ మనుసులోని ప్రతి విషయాన్ని మీ ఖుదా దోస్త్‌తో పంచుకోండి... వారితోటే మాట్లాడండి, వారు చెప్పిందే వినండి.

**3. ధారణ** - నన్ను నా స్నేహితుడితో బంధించి ఉంచగలిగేది ఒక్కటే బంధము–అది నాలోని సత్యమైన పవిత్రత. వారు ఎంతో భోలానాథుడు, చాలా మధురమైనవారు, సంపూర్ణ పవిత్రులు. వారికి చతురత, దేహాభిమానము నచ్చవు.

**4. చింతన** -

– సత్యమైన స్నేహము అని దేనిని అంటారు?

– సత్యమైన స్నేహితుని స్వరూపము ఎలా ఉంటుంది?

– ఆత్మల స్నేహానికి, భగవంతుని స్నేహానికి ఉన్న తేడా ఏమిటి?

– నా ఖుదా దోస్త్ నన్ను ఎలా చూడాలనుకుంటున్నారు?

**5. కర్మయోగుల కొరకు** – ప్రియమైన కర్మయోగుల్లారా! మన ఈ జీవిత ప్రయాణంలో అకస్మాత్తుగా ఒక సంఘటన జరిగింది. మనకు ఎటువంటి స్నేహితుడు లభించారంటే మన పూర్తి బాధ్యతను వారే స్వీకరించారు, 21 జన్మలకు కావలసినదంతా ఇచ్చారు. మనకు ఎంత గొప్ప భవిష్యత్తును ఇచ్చారంటే రాజు–మహారాజులు లేక కోటీశ్వరులకు కూడా ఉండని భవిష్యత్తును ఇచ్చారు. అంతేకాక వారు మన నుండి ఏమీ ఆశించడం లేదు. వారు కేవలం, కేవలం మనకు ఇస్తూనే ఉన్నారు. ఇటువంటి నిష్కామ స్నేహితుడిని పొంది మనము ధన్యులమయ్యాము.

ఆత్మలమైన మనం కుచేలుడిలా మనలోని నిజ గుణాలను, శక్తులను పోగొట్టుకుని దుఃఖిగా, పేదవారిగా అయ్యాము. మనవద్ద పిడికెడు అటుకులు తప్ప ఏమీ మిగలలేదు. కుచేలుడిగా ఉన్న మనల్ని ఖుదా తమ స్నేహితుడిగా చేసుకుని గవ్వను వజ్రంలా తయారు చేసారు.